సాక్షి మెదక్

మంగళవారం : 1 : ఏప్రిల్ : 2025

పట్టణంలోని నవాపేట్ దర్గాలో ముస్లింల ప్రార్థన



శుభాకాంక్షలు చెబుతున్న పద్మారెడ్డి, సుభాష్‌రెడ్డి







ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

భక్తిశ్రద్ధలతో ఈద్ ఉల్ ఫితర్

ముస్లింల అతిపెద్ద పండుగైన ఈద్–ఉల్–ఫితర్‌ను జిల్లావ్యాప్తంగా సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనాలు చేసుకొని ఈద్ ముబారక్ చెప్పుకొన్నారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి వేర్వేరుగా ముస్లింలను మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. – మెదక్‌జోన్

న్యూస్‌రీల్

ఆపద వేళ అభయం



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేష్

మెదక్‌జోన్: ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో శిక్షణ పొందిన యువతీ, యువకులు అభయహస్తం అందిస్తారని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. ఆపదమిత్ర పథకంలో భాగంగా మార్చి 20వ తేదీ నుంచి 31 వరకు 200 మంది ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు 12 రోజులపాటు శిక్షణ ఇచ్చారు. చివరి రోజు సోమవారం వారికి సర్టిఫికెట్లు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వరదలు, భూకంపాలు, సునామీలు, అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో శిక్షణ పొందిన వలంటీర్లు వ్యక్తులతో పాటు ఆస్తులను ఏ విధంగా రక్షించాలనే అంశాలపై శిక్షణ పొందారన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి దామోదర్‌రెడ్డి, అగ్నిమాపక అధికారి వేణు తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల ఆత్మగౌరవం దెబ్బతీయొద్దు: ఎస్జీటీయూ

వెల్దుర్తి(తూప్రాన్): రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల వ్యవహరిస్తున్న తీరు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని ఎస్జీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు సంవత్సరంలో 50 శాతం సెలవులు ఉంటాయని అనడం సహేతుకమైన అంశం కాదన్నారు. మిగితా దేశాలతో పోలిస్తే మన దేశంలోనే తక్కువ సెలవులు, ఎక్కువ పని దినాలు ఉన్నాయని తెలిపారు. ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం సానుకూల వైఖరిని ఏర్పరచుకోవాలన్నారు. వారి ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడొద్దని హితవుపలికారు. ఐదు డీఏలు, పీఆర్సీ గురించి అడిగే సరికి ఉపాధ్యాయుల పనిదినాలు గుర్తుకురావటం శోచనీయమని అన్నారు.

డీఈఓ ఆదేశంతో అనుమతి

శివ్వంపేట(నర్సాపూర్): కేజీబీవీ వసతి గృహంలోని విద్యార్థిలను వారి తల్లిదండ్రులు పండుగ రోజు కలుసుకునేందుకు డీఈఓ ఆదేశంతో అనుమతి ఇస్తామని ప్రిన్సిపాల్ మంజుల సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉగాది సందర్భంగా విద్యార్థినులకు వారి తల్లిదండ్రులు ఇంటి నుంచి తీసుకొచ్చిన ఆహార పదార్థాలను ఇచ్చేందుకు అనుమతి ఇవ్వకపోవడంతో వారు ఎండలో ఇబ్బంది పడ్డారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇకమీదట పండుగల రోజు విద్యార్థిలను వారి తల్లిదండ్రులు కలిసేందుకు డీఈఓ అనుమతి తీసుకొని ఇబ్బ ందులు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

మనోహరాబాద్(తూప్రాన్): జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపడుతున్నామని తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దండుపల్లి వద్ద జాతీయ రహదారి– 44పై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రమాదాలు జరిగినప్పుడు కారణమైన వాహనాలను గుర్తించడానికి ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను అక్కడక్కడ బిగించినట్లు తెలిపారు. అలాగే పోలీస్‌స్టేషన్‌లో జిరాక్స్ మిషన్, మౌలిక వసతుల కల్పనకు ఐటీసీ స్వచ్ఛంద సంస్థ కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, ఎస్‌ఐ సుభాష్‌గౌడ్, ఐటీసీ పరిశ్రమ హెచ్‌ఆర్ సూర్యభగవాన్ పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాడుతాం



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చండూర్‌లో ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టాడని రెవెన్యూ సిబ్బంది కక్షపూరితంగా వ్యవహరించి ఆ ఇంటిని కూల్చివేశారని, బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి స్పష్టం చేశారు. సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి కూల్చివేసిన ఇంటిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని పెత్తందారుల మాటలు విని రెవెన్యూ అధికారులు దళితుడి ఇంటిని కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇళ్లు ఇస్తామని మోసం చేస్తే, ఈ ప్రభుత్వం ఉన్న ఇళ్లను కూలిచ్చేస్తుందని మండిపడ్డారు. బాధితుడికి న్యాయం జరగకపోతే ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల పార్టీ కన్వీనర్ దప్పు మల్లేశం, ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గాదాస్, కొమ్ము శేకులు, ప్రసాద్, స్వామి, మొగులయ్య పాల్గొన్నారు.

ఆస్తి పన్ను 80.76% వసూలు

తూప్రాన్ ప్రథమం.. రామాయంపేట చివరిస్థానం

- జిల్లావ్యాప్తంగా బకాయిలు రూ. 13.44 కోట్లు
- వసూలు చేసింది రూ. 10.78 కోట్లు

జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో కలిపి ఈ ఏడాది మార్చి 31 వరకు 80.76 శాతం ఆస్తి పన్ను వసూలైంది. ప్రభుత్వం 90 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో చివరి ఆరు రోజులు పన్ను చెల్లించడానికి ప్రజలు ముందుకొచ్చారు. 86 శాతం ఆస్తి పన్ను వసూళ్లతో తూప్రాన్ మున్సిపాలిటీ మొదటి స్థానంలో నిలవగా.. రెండవ స్థానంలో నర్సాపూర్, మూడో స్థానంలో మెదక్, చివరి స్థానంలో రామాయంపేట నిలిచాయి. – మెదక్‌జోన్



జిల్లాలో మెదక్, రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీలు ఉన్నాయి. వీటిలో మెదక్ మున్సిపాలిటీ గ్రేడ్– 2 పరిధిలోకి రాగా ఇది 1953లో ఏర్పడింది. జనాభా 50 వేల పైచిలుకు ఉంది. మిగితా మూడు మున్సిపాలిటీలు 2018 ఆగస్టులో ఆవిర్భవించాయి. ఈ మూడు మున్సిపాలిటీలు గ్రేడ్– 3 పరిధిలోకి వస్తాయి. వీటిలో జనాభా 40 వేల లోపు ఉన్నారు. మెదక్ బల్దియాలో రూ. 5.54 కోట్ల వివిధ రకాల పన్నులు వసూలు కావాల్సి ఉండగా, రూ. 4.50 కోట్లు వసూలు కాగా ఇంకా రూ. కోటి బకాయి ఉంది. ఈ లెక్కన వసూ లు అయింది 80 శాతం మాత్రమే. అలాగే తూప్రాన్ మున్సిపాలిటీలో రూ. 2,62,12,000 కోట్లు వసూలు కావాల్సి ఉండగా, రూ. 2,23,71,000 కోట్లు చెల్లించారు. ఈ లెక్కన 86 శాతం పన్ను పన్ను వసూళ్లతో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది. నర్సాపూర్ మున్సిపాలిటీలో రూ. 3,74,97,000 కోట్లకు రూ. 3,06,16,000 కోట్లు సిబ్బంది వసూలు చేశారు. ఈ లెక్కన 82.65 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. రామాయంపేట బల్దియాలో రూ. 1,57,00,000 కోట్లకు రూ. 99 లక్షలు మాత్రమే చెల్లించారు. ఆస్తి పన్ను వసూళ్లలో జిల్లాలోనే రామాయంపేట ఆఖరు స్థానంలో నిలిచింది.

చివరి రోజు రూ. 50 లక్షలు

2024 వార్షిక పన్ను వసూళ్ల కోసం సిబ్బంది అహర్నిశలు శ్రమించారు. మార్చి 31 వరకు పన్ను చెల్లిస్తే పన్నుపై విధించిన వడ్డీకి 90 శాతం రాయితీ ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో మార్చి 25వ తేదీ నుంచి 31 వరకు పన్ను బకాయి పడిన వారు పెద్ద మొత్తంలో చెల్లించడానికి ముందుకొచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన రాయితీని వినియోగించుకున్నారు. కాగా చివరి రోజు నాలుగు మున్సిపాలిటీల్లో రూ. 50 లక్షల వరకు పన్నులు వసూలు కావడం గమనార్హం.

ప్రభుత్వ బకాయిలే ఎక్కువ..

జిల్లావ్యాప్తంగా రూ. 13.44 కోట్లకు గానూ రూ 10.78 కోట్ల ఆస్తి పన్ను వసూలైంది. మిగితా రూ. 2.65 కోట్లు వసూలు కాలేదు. బకాయిపడిన దాంట్లో 90 శాతం వివిధ ప్రభుత్వ కార్యాలయాలే ఉన్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిన స్పందించ లేదని పేర్కొన్నారు.

జిల్లాలో ఆస్తి పన్ను వసూలు ఇలా..

మున్సిపాలిటీ	బకాయిలు	వసూలైంది	చేయాల్సింది
మెదక్	రూ. 5.50 కోట్లు	రూ. 4.50 కోట్లు	రూ. కోటి
రామాయంపేట	రూ. 1.57 కోట్లు	రూ. 99 లక్షలు	రూ. 58 లక్షలు
నర్సాపూర్	రూ.3,74,97,000	రూ.3,06,16,000	రూ. 68.81 లక్షలు
తూప్రాన్	రూ. 2,62,12,000	రూ. 2,23,71,000	రూ. 38.41 లక్షలు

స్వయం ఉపాధికి 'యువవికాసం'

కలెక్టర్ రాహుల్‌రాజ్



మీ సేవ పోర్టల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

హవేళీఘణాపూర్(మెదక్)/మెదక్‌జోన్: స్వయం ఉపాధి కల్పించేందుకు చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మీసేవ కేంద్రాన్ని పరిశీలించి ఆన్‌లైన్ పోర్టల్ గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటివరకు హవేళీఘణాపూర్ మండలంలో 68 దరఖాస్తు స్వీకరించినట్లు చెప్పారు. ఈ పథకంలో 75 రకాల యూనిట్ల ఎంపికకు అవకాశం ఉందన్నారు. జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా డీఆర్‌డీఓ ఉంటారని తెలిపారు. అర్హులు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసి ప్రింట్‌ను ఎంపీడీఓ, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్‌కు అందజేయాలని సూచించారు. జిల్లాలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఇదే పథకానికి సంబంధించి సీఎస్ శాంతికుమారి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీలైనంత ఎక్కువ మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు చేపడతామని వివరించారు.

నేటి నుంచి టోల్ మోత



అల్లాపూర్ శివారు జాతీయ రాహదారిపై టోల్‌ప్లాజా

వాహనదారులపై మరింత భారం



పెరిగిన టోల్‌గేట్ కొత్త ధరల పట్టిక

తూప్రాన్: మండలంలోని అల్లాపూర్ శివారు 44వ నంబర్ జాతీయ రాహదారిపై ఏర్పాటు చేసిన టోల్‌గేట్ మీదుగా ప్రయాణం మరింత భారం కానుంది. 5 నుంచి 10 శాతం టోల్ రేట్లు పెంచినట్లు నేషనల్ హైవే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పెరిగిన ధరలు మంగళవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే వాహనదారులు టోల్‌గేట్ భారం అధికంగా ఉందని గగ్గోలు పెడుతుండగా, మరోమారు రేట్లు పెంచారు. అయితే ఏటా ఏప్రిల్ మొదటి వారంలో ధరలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం వీలు కల్పించింది. పాత ధరలను చెల్లించలేకే కొందరు వాహనదారులు అల్లాపూర్, ఇమాంపూర్ మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. మరికొందరు పాలాట, శివ్వంపేట మండలం పోతారం గ్రామం మీదుగా వెళ్తున్నారు. నిత్యం ఈ టోల్‌గేట్ మీదుగా 12 నుంచి 15 వేల వరకు వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రోజువారి టోల్ గేట్ రూ. 12 లక్షల నుంచి రూ. 15 వరకు ఆదాయం ఉంటుంది. పెరిగిన ధరలతో వాహనదారుల జేబుకు చిల్లు పడనుంది. కాగా టోల్‌ప్లాజా ఏర్పాటు చేస్తున్న సమయంలో చుట్టూ 20 కిలోమీటర్ల వరకు వాహనదారులకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. ప్రస్తుతం రూ. 350 చెల్లించి నెలవారీ పాసులు పొందాలని అధికారులు సూచిస్తున్నారు. కాని టోల్‌ప్లాజా సమీప గ్రామాల ప్రజలు నిత్యం తూప్రాన్ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సామగ్రి కోసం రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. ఇందుకు టోల్ రుసం ఎలా చెల్లించాలని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు స్పందించి స్థానికులకు ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

ముస్లింల సంక్షేమానికి కృషి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

హత్నూర(సంగారెడ్డి): ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీతారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని దౌల్తాబాద్ ఈద్గాలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ముస్లింలను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... మైనార్టీల అభివృద్ధికి తాను ఎప్పుడు సహకరిస్తానన్నారు. అలాగే పీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మెదక్ డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నేటి నుంచి పోలీస్‌యాక్ట్

మెదక్ మున్సిపాలిటీ: జిల్లాలో మంగళవారం నుంచి పోలీస్‌యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఈనెల 30వ తేదీ వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. పోలీస్ అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి సభలు, సమావేశాలు, రాస్తారోకోలు నిర్వహించరాదని అన్నారు.

అమ్మకు బోనం.. భక్తుల పరవశం



బోనాలతో మహిళలు

నార్సింగి మండలంలోని శేరిపల్లిలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రేణుక మాతకు గ్రామస్తులు బోనాలు సమర్పించారు. అంతకుముందు అమ్మవారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామంలోని రైతులు బండ్ల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ముత్యాలు, యాదగిరి, భిక్షపతి, సిద్దిరాములు, రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు. – చిన్నశంకరంపేట(మెదక్)

ఇక సన్న బువ్వ

సన్న బియ్యం వచ్చేశాయి. ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు చేరుకున్నాయి. మంగళవారం నుంచి పంపిణీ చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం విదితమే. హుస్నాబాద్‌లో 8వ రేషన్ షాపులో పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, అలాగే పలుచోట్ల ప్రజాప్రతిని . ధులు, అధికారులు ప్రారంభించనున్నారు.



నేటి నుంచి బియ్యం పంపిణీ

- సర్వం సిద్ధం చేసిన అధికారులు
- ఉమ్మడి జిల్లాలో 28లక్షల మందికిపైగా లబ్ధి
- నేడు హుస్నాబాద్‌లో ప్రారంభించనున్న మంత్రి పొన్నం



సిద్దిపేట పట్టణంలో రేషన్ దుకాణానికి చేరిన సన్నబియ్యం

సాక్షి, సిద్దిపేట: ఉమ్మడి మెదక్ జిల్లాలో 8,83,883 రేషన్ కార్డులున్నాయి. ఇందుకు నెలకు 18,205.019 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. 28,50,964 మందికి లబ్ధిచేకూరనుంది. ఇందులో 8,25,324 ఆహార భద్రత కార్డులకు 26,93,609 సభ్యులకు ఒక్కరికి 6కిలోలు, 58,311 అంత్యోదయ కార్డులకు గాను ఒక్కో కార్డుకు 35 కిలోలు, 248 అన్నపూర్ణ కార్డులకు ఒక్కొక్కరికి 10కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యంను పంపిణీ చేస్తారు.

అక్రమాలకు చెక్

బయటి మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు ఆకాశానంటుతున్నాయి. మధ్య తరగతి, సామాన్యులు కొనలేని పరిస్థితి. ఇది వరకు రేషన్ షాప్‌ల్లో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని సుమారు 80శాతం మంది లబ్ధిదారులు అమ్మి సన్న బియ్యం కొనుగోలు చేసే వారు. దీంతో రేషన్ బియ్యం పక్కదారి పట్టేది. తాము అధికారంలోకి వస్తే సన్న బియ్యం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా కొలువుదీరిన ఏడాదిన్నరకు సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టింది. లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది.

అన్ని ఏర్పాట్లు చేశాం



రేషన్ షాపుల ద్వారా కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే దాదాపు అన్ని రేషన్ షాపులకు బియ్యం చేరుకున్నాయి. ప్రతి నెలా 1 నుంచి 18వ తేదీ వరకు పంపిణీ జరగనుంది. లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి. – తనూజ, డీఎస్‌ఓ, సిద్దిపేట

జిలా	అంత్యోదయ	ఆహార భద్రత	అన్నపూర్ణ	మొత్తం	బియ్యం(టన్నులు)
సిద్దిపేట	18,336	2,72,909	82	2,91,327	5,775.742
మెదక్	13,860	1,99,902	66	2,13,828	4,430.496
సంగారెడ్డి	26,115	3,52,513	100	3,78,728	7,998.781

క్లుప్తంగా

మహిళపై అడవి పంది దాడి


గాయాలతో లక్ష్మి

చిన్నశంకరంపేట(మెదక్‌): అడవిలోకి వెళ్లిన మహిళపై అడవి పంది దాడి చేసిన ఘటన చిన్నశంకరంపేట మండలం ఎస్‌.కొండాపూర్‌ అటవీ ప్రాంతంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని గవ్వలపల్లి తండాకు చెందిన దేవసూత్‌ లక్ష్మీ సోమవారం మోదుగు ఆకులను తెంపేందుకు అడవిలోకి వెళ్లింది. కొండాపూర్‌ రాజుల గుట్ట వద్ద ఆకులు తెంపుతున్న క్రమంలో మహిళపై అడవి పంది దాడి చేసి గాయపర్చింది. అప్రమత్తమైన మహిళ తప్పించుకొని రోడ్డుపైకి చేరింది. విషయం గమనించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, మహిళను మెదక్‌ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

టైరు పగిలి కారు బోల్తా

ఇద్దరికి స్వల్ప గాయాలు


బోల్తా పడిన కారు

చిన్నకోడూరు(సిద్దిపేట): కారు బోల్తా పడిన ఘటన మండల పరిధిలోని మల్లారం శివారులో రాజీవ్‌ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌ మండలానికి చెందిన ఎడవెల్లి సాగర్‌ రెడ్డి, తన సోదరుడి కుమారుడు కారులో హైదరాబాద్‌కు వెళ్తున్నారు. మల్లారం శివారులో కారు టైర్‌ పగిలి డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టింది. కారులో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది వారిని సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

ముగ్గురికి తీవ్ర గాయాలు


ప్రమాద స్థలంలో క్షతగాత్రులు

వట్‌పల్లి(అందోల్‌): టీవీఎస్‌ ఎక్సెల్‌, బైక్‌ ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం అందోలు మండల పరిధిలోని కన్సాన్‌పల్లి గ్రామ సమీపంలో నాందేడ్‌– అకోలా జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు.. అందోలు మండల పరిధిలోని రాంసానిపల్లి గ్రామానికి చెందిన మన్నె గోపాల్‌ తన బావ నగేశ్‌తో కలిసి బైక్‌పై ఆయన స్వగ్రామమైన గడిపెద్దాపూర్‌ గ్రామానికి వెళ్తున్నారు. కన్సాన్‌పల్లి గ్రామ సమీపంలో రహదారి విశ్రాంతి భవనం వద్దకు చేరుకోగానే టేక్మాల్‌ మండలం బర్సీపూర్‌ గ్రామానికి చెందిన దిగాల అంజయ్య టీవీఎస్‌ ఎక్సెల్‌ వాహనంపై జోగిపేటకు వస్తున్న క్రమంలో రెండు బలంగా ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో నగేశ్‌ కాళు విరుగగా, గోపాల్‌, అంజయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద ఘటన సమాచారం అందుకున్న జోగిపేట పోలీసులు అక్కడికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఇందులో నగేశ్‌, గోపాల్‌లను హైదరాబాద్‌లోని నిమ్స్‌ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏడుపాయల్లో నీట మునిగి వ్యక్తి మృతి

పాపన్నపేట(మెదక్‌): ఏడుపాయల్లో నీట మునిగి వ్యక్తి మృతి చెందాడు. పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్‌ గౌడ్‌ కథనం మేరకు.. సంగారెడ్డి జిల్లా నార్సింగ్‌ మండలం అమీరాబాద్‌కు చెందిన సిరిగోల రాజు(24) చందానగర్‌లోని పికిల్‌ సెంటర్‌లో పని చేస్తున్నాడు. నలుగురు స్నేహితులతో కలిసి సోమవారం ఏడుపాయలకు వచ్చాడు. మధ్యాహ్నం మంజీరా నదిలోని రెండో బ్రిడ్జి సమీపంలో ఇద్దరు వంట చేస్తుండగా, మరో ఇద్దరూ స్నానం కోసం మంజీరా పాయల్లోకి దిగారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగి రాజు మృతి చెందాడు. వీరు మద్యం మత్తులో ఉన్నట్లు తెలుస్తుంది. తోటి స్నేహితులు స్థానికులకు సమాచారం ఇవ్వగా గజ ఈతగాళ్ల సహాయంతో రాజు మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వరిపై తెగుళ్ల దాడి


ఈ ఫొటోలో కనిపిస్తున్న రైతు పేరు కొండె ఎల్లారెడ్డి. దుబ్బాక మున్సిపల్‌ పరిధిలోని చెల్లాపూర్‌ గ్రామం. ఈ యాసంగిలో తన కున్న 10 ఎకరాల్లో వరి పంట వేశాడు. పంట ఈనె గొలుసులు బయటకు వచ్చాక గింజ గట్టి పడకుండా తాలుపోయి(పొల్లు) తెల్లగా నిలబడిపోతుంది. ఎంతో ఖర్చు పెట్టి రకరకాల మందులు స్ప్రే చేసినా ఫలితం లేదు. ఇప్పటికే వేల రూపాయల మందులు తెచ్చి కొట్టినా మట్టిలో పోసినట్లే అయ్యింది. అప్పు తెచ్చి రూ.2 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టింది. పంటకు వచ్చి తెలుగు మాసి తీవ్ర ఆందోళనకు గురవుతున్నాడు. ఇది ఈ ఒక్క రైతు పరిస్థితే కాదు జిల్లాలోని రైతుల అందరి పంటలు ఇలాగే ఉన్నాయి.

చేతికొచ్చే దశలో దెబ్బతింటున్న చేను

- గింజలు గట్టి పడకుండా తాలుపోతున్న గొలుసులు
- ఎన్ని మందులు కొట్టినా దక్కని ఫలితం
- మెడ విరుపు, మొగి పురుగు, అగ్గితెగులు అంటున్న వ్యవసాయాధికారులు
- ఆందోళనలో జిల్లా రైతాంగం


దుబ్బాకలో గింజగట్టి పడకుండా గొలుసు తాలుపోతున్న వరి

దుబ్బాక: వరి పంటలకు మాయదారి రోగం ఏదో సోకడంతో రైతులు పరేషాన్‌లో పడ్డారు. ఆరుగాలం శ్రమించి ముక్కలు చేసుకొని.. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టినా తీరా పంట చేతికొస్తుందన్న గ్యారంటీ లేని పరిస్థితులు ఏర్పడ్డాయి. అసలే వానాకాలంలో భారీ వర్షాలతో పంటలు దెబ్బతిన్నాయి. దిగుబడులు రాక రైతులకు పెట్టుబడులు మీదపడ్డాయి. ఈ యాసంగిలోనైనా పంటలు బాగా వస్తుందని గంపెడాశతో పెద్ద ఎత్తున వరి సాగు చేశారు. తీరా చేను పొట్టదశకు వచ్చి ఈనుతున్న తరుణంలో బయటకు వచ్చిన గొలుసులు గింజలు గట్టిపడకుండా తెల్లగా తాలు పోయి అలాగే నిలబడిపోతుండటంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

3.53 లక్షల ఎకరాల్లో సాగు..

జిల్లాలో చెరువులు, కుంటల్లో సమృద్ధిగా నీరుండటంతో ఈ యాసంగిలో రికార్డు స్థాయిలో 3.53 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు అయ్యింది. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ముందుగా వేసిన వరి పంటలు ఈని గింజలు ఎర్రబడుతున్నాయి. ఈ క్రమంలోనే చాలా ప్రాంతాల్లో ఈనిన వరి చేలు ఈనినట్లుగానే గొలుసులకు గింజలు పాలుపోసుకోకుండా అలాగే తెల్లబడి నిలబడిపోతున్నాయి. దుబ్బాక మండలంలోనే కాదు జిల్లాలోని చాలా గ్రామాల్లో వరి పంటల పరిస్థితి ఇలాగే తయారైంది. కొద్ది రోజుల్లో పంట చేతికొస్తుందనుకున్న రైతులకు ఈ మాయదారి రోగం ఆందోళన కలిగిస్తుంది.

ఇష్ట మొచ్చిన మందులు

వరి చేనుపై రైతులు ఇష్టమొచ్చిన మందులు పిచికారీ చేస్తున్నా ఫలితం లేని పరిస్థితి కనబడుతుంది. నాట్లు వేసినప్పుడు వాతావరణ పరిస్థితులతో ఎద గకుండా ఎర్రగా ఉండటంతో అప్పటి నుంచి ఇప్పుడు ఈని గొలుసు తాలుపోతుండటంతో రకరకాల మందులను వేల రూపాయలు పెట్టి తెచ్చి స్ప్రే చేస్తున్నా ఫలితం లేని పరిస్థితి ఏర్పడింది.

మెడ విరుపు, మొగి పురుగు, అగ్గి తెగుళ్లే..

వరి చేను ఈని గింజలు గట్టి పడకుండా తాలుపోవడం వంటివి మెడ విరుపు, మొగి పురుగు, అగ్గి తెగుళ్ల లక్షణాలుగా వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఇది వరకు అగ్గి తెగులు సోకిన భూముల్లో ఈ మెడ విరుపు తెగులు లక్షణాలు కనబడుతున్నాయని చెబుతున్నారు. వానాకాలంలో సైతం ఇలాగే వరి పంటలకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.

ఏం తోస్తలేదు



నాలుగు ఎకరాల వరి పంట వేసిన. చేను మొత్తం ఈనుతుంది. ఈనినా గొలుసు పాలు పోసుకోకుండా గింజ గట్టి పడకుండా తెల్లగా నిలబడిపోతుంది. చేను గట్టిబడుతుందని మందు తెచ్చి కొట్టినా ఏం లాభం లేదు. వ్యవసాయాధికారి వచ్చి చూశారు. చేతికొస్తుందనుకున్న చేను గట్టికా వట్టి.. ఏం తోస్తలేదు. గత వానాకాలంలో కూడా గిట్లనే అయ్యి చాలా నష్టపోయింది.

– పోతూరి లక్ష్మణ్‌, రైతు దుబ్బాక

పంటలను పరిశీలిస్తాం



జిల్లాలో ఈ యాసంగిలో పెద్ద ఎత్తున వరి పంటల విస్తీర్ణం పెరగడంతో రకరకాల తెగుళ్లు వస్తున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వరి పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తలతో కలిసి వ్యవసాయాధికారులం పరిశీలించి ఎందుకు ఇలా జరుగుతుందో పూర్తిగా అధ్యయనం చేస్తాం. రైతులు తమ పంటలకు సంబంధించి ఏదైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకొస్తే సమస్య మొదట్లోనే వరిష్కరిస్తే ఎక్కువ నష్టం కలుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవచ్చు.

– రాధిక, జిల్లా వ్యవసాయ అధికారి

ప్రస్తుతం వరి పంటలపై మెడ విరుపు లక్షణాలు కనిపిస్తే ట్రై సైక్లోజిల్‌ లేదా గెలిలియో సెన్స్‌ మందులు స్ప్రే చేయాలంటూ వ్యవసాయాధికారులు రైతులకు సూచిస్తున్నారు.

పట్టుబట్టి.. కొలువులు కొట్టి

పట్టణానికి చెందిన వెంకటేశ్‌కు మూడు ప్రభుత్వ ఉద్యోగాలు


తల్లిదండ్రులతో వెంకటేశ్‌

దుబ్బాక: కలెక్టర్‌ అయ్యి పేద ప్రజలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమని దుబ్బాక పట్టణానికి చెందిన గ్రూప్‌ 1 ర్యాంకర్‌ బైండ్ల వెంకటేష్‌ సోమవారం తెలిపారు. దుబ్బాకకు చెందిన రిటైర్డ్‌ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి బైండ్ల నారాయణ కుమారుడు వెంకటేశ్‌ గ్రూప్‌ 1 జనరల్‌ కేటగిరీలో 543 ర్యాంక్‌, ఎస్సీ కేటగిరీలో 31వ ర్యాంక్‌ సాధించాడు. ఇది వరకే గ్రూప్‌ 4లో ర్యాంక్‌ కొట్టి సంగారెడ్డి రెవెన్యూ కార్యాలయంలో జూనియర్‌ అసిస్టెంట్‌గా పనిచేశాడు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్‌ ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. తాజాగా గ్రూప్‌ 1 ఫలితాల్లో ర్యాంక్‌ సాధించడం విశేషం. తనకు ఆర్డీఓ లేదా డీఎస్పీ ఉద్యోగం రావొచ్చని వెంకటేశ్‌ తెలిపారు. తన విజయంలో తల్లిదండ్రుల పాత్రనే కీలకమని, కలెక్టర్‌ కావడమే లక్ష్యమని చెప్పుకొచ్చాడు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

జహీరాబాద్‌ టౌన్‌: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన కోహీర్‌ మండలంలోని బిలాల్‌పూర్‌ గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. కోహీర్‌ ఎస్‌ఐ నరేశ్‌ కథనం మేరకు.. గ్రామానికి చెందిన ఎండీ.ఆరిఫ్‌ (32) రోడ్డు గుండా కాలినడకన వెళ్తున్నాడు. వెనుకాల నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని మరో యువకుడు..

సదాశివపేట రూరల్‌ (సంగారెడ్డి): గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని ఎంఆర్‌ఎఫ్‌ పరిశ్రమ ఎదుట ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. సోమవారం సదాశివపేట సీఐ మహేశ్‌ గౌడ్‌ కథనం మేరకు.. సంగారెడ్డి పట్టణానికి చెందిన మహమ్మద్‌ ఇబ్రహీముద్దీన్‌(24) స్కూటీపై సయ్యద్‌ మన్నాన్‌తో కలిసి జహీరాబాద్‌ వైపునకు వెళ్తున్నాడు. ఎంఆర్‌ఎఫ్‌ పరిశ్రమ ఎదుట వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇబ్రహీముద్దీన్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న సయ్యద్‌ మన్నాన్‌ గాయాలతో బయటపడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

సిద్దిపేటఅర్బన్‌: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. త్రీటౌన్‌ పోలీసుల కథనం మేరకు.. తొగుట మండలం వేములఘాట్‌కు చెందిన దమ్ము శ్రీనివాస్‌ (49) సిద్దిపేట పట్టణంలోని కాళ్లకుంట కాలనీలో నివాసం ఉంటున్నాడు. 29న కూతురు బాలమణిని అత్తగారి ఊరు రాయపోల్‌ మండలం కొత్తపల్లి వద్ద దింపి బైక్‌పై సిద్దిపేటకు తిరిగొస్తున్నాడు. అదే రోజు రాత్రి 11 గంటల సమయంలో ఎన్సాన్‌పల్లి శివారులో ప్రభుత్వ మెడికల్‌ కళాశాల రోడ్డు వద్దకు చేరుకోగానే గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన అతడిని సిద్దిపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుమారుడు అశోక్‌ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

బీఆర్‌ఎస్‌ గిరిజన నాయకుడి హత్య

- మద్యం తాగిన మైకంలో గొడవ
- పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు
- కల్హేర్‌ శివారులో ఘటన


హరిసింగ్‌(ఫైల్‌)

కల్హేర్‌(నారాయణఖేడ్‌): మద్యం తాగిన మత్తులో జరిగిన గొడవలో బీఆర్‌ఎస్‌ గిరిజన నాయకుడిని హత్య చేశారు. ఈ ఘటన కల్హేర్‌ శివారులో నీలం వాగు వంతెన వద్ద ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. కల్హేర్‌ కొత్తచెరువు తండాకు చెందిన హరిసింగ్‌(56) స్థానిక మండల పరిషత్‌లో ఉపాధి హామీ పథకం కింద టెక్నికల్‌ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. ఇతడు చాలా రోజులుగా బీఆర్‌ఎస్‌ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నాడు. ఆతడి భార్య పిప్పిబాయి ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్ట్‌ పద్ధతిలో ఉద్యోగం చేస్తుంది. భార్యాభర్తలు ఇద్దరూ కలిసి ఆదివారం ఉదయం 8 గంటలకు తండా నుంచి కల్హేర్‌ వచ్చారు. రాత్రి హరిసింగ్‌ ఇంటికి వెళ్తున్న క్రమంలో పోమ్యానాయక్‌ తండాకు చెందిన గణపతి, సీతారాం అతడిని కారులో ఎక్కించుకొని వెళ్లారు. మార్గమధ్యలో హరిసింగ్‌, సీతారాం, గణపతి ముగ్గురూ కలిసి మద్యం తాగారు. తాగిన మత్తులో గొడవ జరుగగా ఇద్దరూ కలిసి హరిసింగ్‌ మెడకు తువ్వాల చుట్టి హత్య చేశారు. మృతదేహం కనిపించకుండా ఉండేందుకు కల్వర్టులో దొంగిగొట్టే యత్నం చేశారు. రోడ్డుపై నుంచి ఎవరో వస్తున్నారనే భయంతో మృతదేహాన్ని అక్కడే వదిలేసి పారిపోయారు. మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. విషయం తెలుసుకున్న నారాయణఖేడ్‌ డీఎస్పీ వెంకటరెడ్డి, సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఐలు వెంకటేశం, వెంకట్‌రెడ్డి ఘటనా స్థలాన్ని సందర్శించారు. హత్య చేసిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. తామే హత్య చేసినట్లు నేరం ఒప్పుకున్నట్లు సమాచారం. మృతుడు హరిసింగ్‌ భార్య పిప్పిబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ వెంకటేశం తెలిపారు.

మంత్రాల నెపంతో దాడి

9 మంది అరెస్టు

దుబ్బాకటౌన్‌: మంత్రాల నెపంతో ఓ వ్యక్తిపై దాడి చేసిన కేసులో 9 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సోమవారం బేగంపేట ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. రాయపోల్‌ మండలం ఎల్కల్‌ గ్రామానికి చెందిన తిరుది ఆంజనేయులు మంత్రాలు చేస్తున్నాడని అదే గ్రామానికి చెందిన దొసపల్లి ప్రవీణ్‌ కుటుంబ సభ్యులు అనుమానించారు. 29న రాత్రి ప్రవీణ్‌తోపాటు పలువురు సమీప బంధువులతో కలిసి అంజనేయులుపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అంజనేయులు భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు దాడి చేసిన 9 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులైన దొసపల్లి ప్రవీణ్‌, దొసపల్లి రాజు, దొసపల్లి లక్ష్మి, కాస లక్ష్మిపతి, కాస యాదగిరి, రాజు, నవీన్‌, కరుణాకర్‌, ఆరికెలను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అప్పుల బాధతో ఆటో డ్రైవర్‌ ఆత్మహత్య


కమ్మరి నర్సింలు (ఫైల్‌)

కొండపాక(గజ్వేల్‌): అప్పుల బాధతో ఆటో డ్రైవర్‌ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దుద్దెడ గ్రామంలో చోటు చేసుకుంది. త్రీ టౌన్‌ పోలీసుల కథనం మేరకు.. పోలీస్‌స్టేషన్‌ పరిధిలోని దుద్దెడకు చెందిన రొడ్డ మల్లేశం (31)టాటా ఏస్‌ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత నెల 30న వాహనం పంక్చరైందని ఇంట్లో చెప్పి వెళ్లి రాత్రి వరకు రాలేదు. ఫోన్‌ చేసినా స్విచ్చాఫ్‌ వచ్చింది. కుటుంబీకులు బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. అదే రోజు రాత్రి 11 గంటల ప్రాంతంలో చిన్నాన్న వ్యవసాయ బావి వద్ద మల్లేశం చెప్పుకు ఉరేసుకున్నాడని విషయం తెలుసుకున్న కుటుంబీకులు హుటాహుటినా వెళ్లారు. వాహనం సరిగా నడవక కుటుంబ పోషణ కోసం సుమారు రూ.4 లక్షల వరకు అప్పులు చేశాడని, అవి తీర్చే మార్గంలేక మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నానమ్మ మందలించిందని యువకుడు..

నిజాంపేట(మెదక్‌): ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన కమ్మరి కమలమ్మ మనువడు కమ్మరి నర్సింలు(20) తల్లి చిన్న పుడే చనిపోవడంతో నానమ్మ వద్దే ఉంటున్నాడు. ఈ మధ్య కాలంలో ఆమెకి వయస్సు మీద పడటంతో తాను పని చేయలేక పోతున్నానని, నిన్ను పెంచడం నాతో కాదని, నీవు ఏదైనా పని చేసుకొని బతకాలని మందలించింది. దీంతో మనస్తాపం చెంది క్షణికావేశంలో ఇంట్లో చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యువకుడు చనిపోయే ముందు ఇన్‌స్టాగ్రామ్‌లో 'నేను చనిపోయాక అయినా నా విలువ తెలుస్తుందో ఏమో' అని రీల్‌ పెట్టి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడి నానమ్మ కమలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అత్యాచార నిందితులు అరెస్ట్‌



వివరాలు వెల్లడిస్తున్న పరితోష్‌ పంకజ్‌, పక్కన డీఎస్పీ సత్యయ్య గౌడ్‌

- రిమాండ్‌కు తరలించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ పరితోష్‌ పంకజ్‌

సంగారెడ్డి జోన్‌: మహిళపై అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ పరితోష్‌ పంకజ్‌ పేర్కొన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. 24న ఓ మహిళ భర్తతో కలిసి సంగారెడ్డి పట్టణానికి పనిపై వచ్చారు. అనంతరం అర్ధరాత్రి 1 గంటల సమయంలో ఆటోలో తిరుగు ప్రయాణం అయ్యారు. మామిడిపల్లి చౌరస్తాలో భర్త మూత్ర విసర్జనకు వేసేందుకు ఆటోను నిలిపారు. ఇంతలో మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తిస్తుండగా భర్త వచ్చాడు. ఆమెపైదాడి చేయడంతో అక్కడే స్పృహ కోల్పోయి పడిపోయాడు. అనంతరం ఆమెను బలవంతంగా స్కూటీపై ఎక్కించుకొని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారం చేశారు. భర్త ఫిర్యాదు మేరకు ఇద్దరు నిందితులను సోమవారం అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుల నుంచి స్కూటీతోపాటు 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో డీఎస్పీ సత్యయ్య గౌడ్‌ ఉన్నారు.

మొక్కలపై అవిశ్రాంత ప్రేమ

ప్రకృతిని సృష్టించిన ఆర్టీసీ రిటైర్డ్‌ ఉద్యోగి

- ఉద్యోగ రీత్యా ఊరు విడిచి వెళ్లినా మళ్లీ సొంత గ్రామానికి
- ఎకరంలో 600 మొక్కలు నాటి ఉద్యానవనం
- సేంద్రియ ఎరువులను ద్రవ రూపంలో అందజేత
- విశ్రాంత జీవనంలో మొక్కల సంరక్షణకు సమయం


వాటర్‌ ఆపిల్‌ పండ్లను చూపిస్తున్న రైతు రామారావు



వాటర్‌ ఆపిల్‌

హుస్నాబాద్‌రూరల్‌: నేలల స్వభావంతోనే రైతులు పంటలు సాగు చేస్తారు. తరి నేల వరి సాగుకు యోగ్యమైన భూమి. ఇందులో వరి తప్ప మరో పంట వేయడానికి రైతులు ఆసక్తి చూపరు. అలాంటి తరి నేలలో ఎకరంలో 600 మొక్కలు నాటి ప్రకృతిని సృష్టించాడు ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగి బొంపెల్లి రామారావు. వరి పంట వద్దు ప్రకృతి పర్యావరణం ముద్దు అన్నట్లు రకరకాల మొక్కలు సేకరించి నాటి నిత్యం చెట్ల సంరక్షణలోనే రైతు కాలం సాగిపోతుంది. చెట్లు పెంచితే పక్షులు చేరి కిచకిచరాగాలు తీస్తే పల్లె ప్రకృతి మురిసి పోవాలని, పర్యావరణంకు హాని కలుగకూడదని రైతు ఆరాటపడుతున్నాడు.

2017లో ఉద్యోగ విరమణ చేశాక..

హుస్నాబాద్‌ మండలం తోటపల్లి గ్రామానికి చెందిన బొంపెల్లి రామారావు 10వ తరగతి పూర్తి చేసి 1980లో ఆర్టీసీలో మెకానిక్‌ ఉద్యోగంలో చేరి 2017లో ఉద్యోగ విరమణ చేశాడు. తల్లిదండ్రులది వ్యవసాయ కుటుంబం కావడంతో పంటలు అంటే ప్రాణం. చిన్నప్పటి వ్యవసాయ బావి పరిసరాలు తాటి వనాలు, ఎల్లమ్మ చెరువు నీటి జలాశయంతో పాటు కరీంనగర్‌ నుంచి తోటపల్లికి వచ్చి పోయేవాడు. పండ్ల తోటలతో వ్యాపారం చేయాలనే ఆలోచన రైతుకు లేదు పంటలు సాగుకు కొత్త పద్ధతులను గ్రామీణ రైతులకు పరిచయం చేయాలనే తపన రామారావుది.


డ్రిప్‌ ద్వారా తోటకు నీటి సరఫరా

తన పంట చేలను ప్రకృతికి కొత్త అందాలను తెచ్చేవి. ఉద్యోగ రీత్యా ఊరు విడిచి కరీంనగర్‌లోనే స్థిరపడ్డ రామారావు ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివించాడు. కుమారుడు అమెరికాలో సాఫ్ట్‌వేర్‌ ఉద్యోగంతో స్థిరపడగా కూతురు ఆస్ట్రేలియాలో స్థిరపడ్డారు. అమ్మానాన్నలు పుట్టిన ఊరిలో ఉండగా ఉద్యోగ విరమణ చేసిన రామారావు ఏడాది

ఎకరంలో 600 మొక్కలు

2019లోనే ఊరికి వచ్చి తన ఆరు ఎకరాల వ్యవసాయ భూమిలో ఎకరంలో 600 మొక్కలు నాటి ఉద్యానవనం చేశాడు. శ్రీగంధము 300, జామ 200, దానిమ్మ, పనస, మామిడి, వాటర్‌ ఆపిల్‌, ఉసిరి, బొప్పాయి 100 రకరకాల చెట్లను నాటించాడు. మరో 3 ఎకరాల్లో ఆయిల్‌ పామ్‌ మొక్కలు నాటించి ప్రకృతిని సృష్టించాడు. అమ్మానాన్నలు 60 ఏళ్ల వరి పంట సాగు చేసే రామారావు పంటను మార్చి మొక్కలను పెంచుతున్నాడు. మరో రెండు ఎకరాల్లో సేంద్రియ పద్ధతిలో వరి సాగు సన్న రకం సాగు చేస్తున్నాడు. మొక్కలకు డ్రిప్‌ సిస్టం ఏర్పాటు చేసి నీరు అందించడంతో

పండ్ల మొక్కల పెంపకం

తన తోటలో వాటర్‌ ఆపిల్‌, మామిడి, జామ పండ్లు పెద్ద పరిమాణంలో ఉంటడంతో మార్కెట్‌లో డిమాండ్‌ ఉంది. పండ్లు కరీంనగర్‌ మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయిస్తాడు. పంటల పై ఎంత ఆదాయం వచ్చినా వాటిని మొక్కల సంరక్షణకే ఉపయోగిస్తాడు. వాటర్‌ ఆపిల్‌ జామ, మామిడి పండ్లను తోట వద్దకు ఎవరు వచ్చినా లేదనకుండా తెంచి ఇస్తాడు. పల్లె రైతులకు నూతన పంటల సాగు పై అవగాహన కల్పిస్తూ వరికి బదులు వాణిజ్య పంటలు సాగు చేయాలని సూచిస్తాడు. వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు అవగాహన కల్పిస్తే కొత్త రకం పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు వస్తారని భావిస్తున్నాడు.

పాటు సేంద్రియ ఎరువులను ద్రవ రూపంలో అందిస్తూ మొక్కలను ప్రాణం కంటే ఎక్కువ చూసుకుంటాడు.